తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం, 23.10.2024 | పేజీలు : 08
Follow :

# దళారులను ఆశ్రయించొద్దు

- శంకరపట్నంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**శంకరపట్నం జనంసాక్షి:** మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం శంకరపట్నం మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. వరి కోతలు ప్రారంభమై రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎట్టకేలకు మంగళవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా మండలంలోని తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మెట్టుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పొద్దుటూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మొలంగూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గద్దపాక సింగిల్ విండో ఆధ్వర్యంలో నెలకొల్పిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మెట్టుపల్లి ఉన్నత పాఠశాలలో మేనేజ్మెంట్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఇదే గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, లింగాపూర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్తగట్టులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడనుండి కేశవపట్నం మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేశవపట్నం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే

మిగతా 2లో..



## అకాల వర్షాలతో అన్నదాతల బెంబేలు

కల్లల్లో ధాన్యం కాపాడుకోవడానికి నానా తంటాలు

ఆరుగాలం శ్రమించి చేతికొచ్చిన పంట ఆరబెట్టడంలో రైతులు బిజీగా ఉన్నారు. ఈ తరుణంలో వర్షాలు అన్నదాతను కలవరపెడుతున్నాయి. ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో రైతులు వరి కోతలు చేపట్టి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా పోశారు. మంగళవారం నాడు ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టగా అకస్మాత్తుగా వర్షాలు కురవడంతో ధాన్యాన్ని తడవకుండా కాపాడడానికి రైతులు నానా తండాలు పడ్డారు. అప్పుడే వర్షాలు, మరి కొద్దిసేపటికి ఎండలు రావడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపుగా 10 రోజులు గడుస్తున్న తూకాలు ప్రారంభం కాలేదు. త్వరగా తూకాలు ప్రారంభించి ధాన్యాల్ని తరలించాలని రైతులు కోరుతున్నారు.

– నిజాంసాగర్ (జనంసాక్షి)



## మాల్యాపూర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్

**కుక్కల సంతానం వృద్ధి చెందకుండా ఆపరేషన్లు**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**

**గోదావరిఖని జనంసాక్షి:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్యాపూర్ దగ్గర యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్, 2023 ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్యాపూర్ యందు యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను హైదరాబాద్ కు చెందిన యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేంద్రంలో ఒక ఆపరేషన్ థియేటర్, 50 కుక్కలను ఉంచడానికి అవసరమైన బోన్లు ఏర్పాటు చేశామని, రామగుండం నగరపాలక

మిగతా 2లో..

# రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

**తేమ శాతం లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి:జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్..**



**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):** ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున మేడిపల్లి మండలం కాచారం గ్రామం మరియు భీమారం మండలాల్లోని దేశాయిపేట్, గోవిందారు గ్రామంలో ఐకేపీ ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు. అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, గన్ని బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, వర్షాకాలం అయినందున వర్షం పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో

మిగతా 2లో..



## 'పారమిత'లో మేధో సంపత్తి దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం రోజు జాతీయ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ పేటెంట్ కార్యాలయం, సి.ఎస్.ఐ.ఆర్ ఆన్లైన్ విధానం లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితిన్ తివారీ, హెడ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ గ్రూప్, ఐ.పి.ఆర్ లైసెన్సింగ్ ఎగ్జిక్యూటివ్ నిధి చద్దా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, డైరెక్టర్ హన్మంతరావు, ఐ.పి.ఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముళ్ళ పొదల్లో ప్రకృతి వనం

**పట్టించుకోని అధికారులు**




**గంభీరావుపేట(జనంసాక్షి):** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనాలు ముళ్ళతో పెరిగిపోయిందని బండ రమేష్ మాట్లాడుతూ దీన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి2020 మధ్యకాలంలో సుమారు 6 నుండి 7 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేశారు మొదటి రెండు సంవత్సరాలు ఉపాధి హామీ అధికారులు చూసుకున్నారు తర్వాత గ్రామపంచాయతీకి అప్పగించినారు ప్రకృతి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినారని ప్రజలు వాపోతున్నారు నడవాలంటే పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి ప్రకృతి వనంలో ప్రజలకు మంచి వాతావరణం పంచడంతోపాటు వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని పల్లె ప్రకృతి వాలు

మిగతా 2లో..

## ఎమ్మెల్యే గంగులకు మాతృ వియోగం



**కరీంనగర్ ప్రతినిధి(జనంసాక్షి):** ఎమ్మెల్యే, గంగుల కమలాకర్ తల్లి గంగుల నరసమ్మ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. ప్రస్తుతం గంగుల కమలాకర్ విదే శీ పర్యటనలో ఉండడంతో సమాచారం కు టుంబ సభ్యులు అందించారు. ఈ విషయం తెలుసుకున్న గంగుల విదేశాల నుంచి బయలుదేరాడని బుధవారం నాటికి చేరుకుంటాడని తెలిపారు. కాగా గంగుల తల్లి వియోగం చెందిన విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మేయర్ సునీల్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.



# పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చేందిన రమేష్ కుమారుడు తనీష్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రమేష్ కుమారుడు తనీష్ కు ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవాలయంపై దాడికి నిరసనగా ధర్నా.




**ఆర్మూర్, అక్టోబర్ 22 (జనంసాక్షి):**
ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామ హిందూ సమితి ఆధ్వర్యంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా అంకాపూర్ గ్రామ రహదారిపై పెద్ద ఎత్తున హిందువులు మహా ధర్నా నిర్వహించా రు.హైదరాబాదులోని ముత్యాలమ్మ దేవాలయంపై దుండగుల దాడిని ఖండించారు. హిందువుల ఆలయాలపై, పూజారులపై దాడులు చేస్తే ప్రభుత్వం మెడలు వంచి తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. హిందూ దేవాలయాల నుండి ప్రభుత్వాలు ఆదాయాన్ని పొందుతూ, ప్రభుత్వాలు ఆలయాల ను పరిరక్షించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం ముస్లిం,మైనారిటీ వర్గాలకు అండగా ఉండడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ సమితి అధ్యక్షుడు సల్ల బొర్రయ్య, న్యాయవాది జెస్సు అనిల్, గ్రామ ప్రజలు వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌లేని ప్రయాణం నేరం

**ముస్తాబాద్ (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పట్టణంలో హెల్మెట్ లేకుండా,రాంగ్ రూట్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేసిన,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన ఈ కెమెరాల ద్వారా ఫోటోలు తీసి జరిమానా విధించడం జరుగుతుంది.వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తప్పని సరిగా హెల్మెట్ దరిస్తూ పోలీస్ వారికి సహకరించాలి.స్వీయ రక్షణతో పాటు కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ దరించండి.అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మీ తలకు హెల్మెట్ మాత్రమే రక్షణ ఇవ్వగలదు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెంట్ ధరించడం వల్లప్రాణాలలు.కాపాడుకోవచ్చు.ప్రమాదాలు చెప్పి రావు మన మీద మన కుటుంబం ఆధారపడి ఉంటుంది, ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి. ఎస్సై గణేష్ అన్నారు

# రాష్ట్రస్థాయికి 'తేజాస్' విద్యార్థులు

### తేజాస్ జూనియర్ కళాశాల చైర్మన్ సి.హెచ్.సతీష్ రావు.




**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**కరీంనగర్ లో 68వ అండర్ 19 ఎస్ జిఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఈ నెల 21న తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ (కొత్తపల్లి) నుంచి విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎం పిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సతీష్ రావు మాట్లాడుతూ... మా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా తోపాటు ఆటా పాటలలో పిఈటిలతో ప్రత్యేక ట్రైనింగ్ ఇప్పిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఎండీ. అలిమోద్దీన్, పి. యోగేశ్వర్ లను తేజాస్ జూనియర్ కళాశాల చైర్మన్ సి. హెచ్.సతీష్ రావు అభినందించారు.

# నేషనల్ అడ్వెంచర్ క్యాంపుకు శాతవాహన వర్సిటీ వాలంటీర్లు



**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):**శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి నేషనల్ అడ్వెంచర్ క్యాంపుకు వెళ్లిన ఎస్ఎస్ వాలంటీర్లలో పదిమంది కలిసి వాలంటీర్లులో జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి ఆకుల అనూష అనే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అడ్వెంచర్ క్యాంపు ఇన్స్టుమెంటల్ టీం లీడర్ గా ఎంపిక ఎంపికయ్యారు. దేశంలోని ఐదు రాష్ట్రాలు ఐదు విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకి 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అడ్వెంచర్ క్యాంపు ఇన్స్టుమెంటల్ టీం లీడర్ గా ఎంపికయ్యారని శాతవాహన విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రానికి నేతృత్వం వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి తెలియజేశారు. 22 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ వరకు పది రోజులపాటు ఈ అడ్వెంచర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం అటల్ బిహారి వాజ్పేయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ లో భాగంగా బాధ్యతలు నిర్వహించారు. ఈరోజు అనగా 22 అక్టోబర్ పది రోజుల్లో భాగంగా మొదటి రోజు రిజిస్ట్రేషన్ ఇనాగరల్ కార్యక్రమం తో పాటు శిక్షణలో ఏ విధంగా వాలంటీర్లు నడుచుకోవాలని, అడ్వెంచర్ ట్రైనింగ్ ఏ విధంగా ఉంటుంది అనేటువంటి విషయాలను అడ్వెంచర్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్స్ తెలియజేశారు. మధ్యాహ్నం రోప్ త్రాడు ట్రైనింగ్ కి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ శిక్షణలో శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు అబ్బాయిలు ఐదుగురు అమ్మాయిలు వివిధ డిగ్రీ కళాశాలను మరియు విశ్వవిద్యాలయం నుంచి వెళ్లి వారి యొక్క ఆసక్తిలను కనబరచడం జరిగింది. తాడులు వివిధ రకాల త్రాడులు( డైనమిక్ రోపు, స్టాటిక్ రోపు)వాటిని ఏ విధంగా ముడులు వేయాలి ఆ ముడులు ఏ విధంగా విడదీయాలి. (థమ్ నోడ్, మదర్ నోడ్, గైడ్ మెన్ నోడ్) అనే అంశాలను కూడా శిక్షణలో భాగంగా తెలియజేశారు.

## షీ టీం పై విద్యార్థులకు అవగాహన..

రామగిరి, జనంసాక్షి:రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి పాఠశాలలో పే టీం పై అవగాహన కల్పించారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్, ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయికి ఆదర్శ పాఠశాల విద్యార్థిని .

### అభినందించిన ప్రిన్సిపాల్ సంపత్ కుమార్.

సైదాపూర్(జనంసాక్షి):మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థిని అఖిల కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం,శాతవాహన యూనివర్సిటీ లో ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఉమ్మడి కరీంనగర్ హాకీ,సాఫ్ట్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబడచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి ని ఓ. అఖిలను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉయ్యాల విష్ణువర్ధన్ గౌడ్ అభినందించారు.





# మాల్కాపూర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్

సంస్థ పరిధిలో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమం క్రింద గుర్తించిన కుక్కలను, వాటి సంతానం వృద్ధి చెందకుండా ఏరియా వారీగా పట్టుకొని, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్, 2023 ప్రకారం కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం రోజుల పాటు బర్త్ కంట్రోల్ సెంటర్ యందే ఉంచి, తరువాత కుక్కలను పట్టిన ప్రాంతాలలో తిరిగి విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించిన దాదాపు 3500-4000 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తి అయ్యేవరకు ఈ కార్యక్రమం సుమారు 3 నుండి 4 నెలల వరకు నిర్వహించడం జరుగుతుందని,కేవలం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోనే కాకుండా, చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి కూడా కుక్కలను తీసుకువచ్చి వాటికి కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం తరువాత కుక్కలను పట్టిన ప్రాంతాలలో తిరిగి విడిచిపెట్టడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దళారులను ఆశ్రయించొద్దు

మాట్లాడుతూ రైతులు ఇబ్బందులకు గురికాకుండా మిల్లర్లు సహకరించాలని, రైతులు సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయల బోనస్ ను వెంటనే ఇచ్చేలా చర్యలు చేపడతామని, రైతుబంధు ద్వారా గత ప్రభుత్వం వేలకోట్ల ప్రజాధనాన్ని గుట్టలు చెట్లు పుట్టలు లాంటి బీడు భూములకు రైతుబంధు వేసి సామాన్యులకు తీవ్ర నష్టం కలిగించారని ఇప్పుడు అలా జరగకుండా ఈ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ చందు, మండల వైద్యాధికారి గోట్టే శ్రావణ్ కుమార్, ఎమ్మార్వో బత్తుల భాస్కర్, ఎంపీఓ కాసగోని ప్రభాకర్, ఏఈవో లు సునంద, రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండారి తిరుపతి, గాజుల శ్రీనివాస్, గొట్టే మధు, ఎండి.హిసాముద్దీన్, శ్రావణ్ ప్రవీణ్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చెయ్యాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఎ మదన్మోహన్, డి ఎస్ ఓ , డి ఎం, ఎమ్మార్వో వసంత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముళ్ళ పొదల్లో ప్రకృతి వనం

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పాటు చేసినారు కానీ విధి నిర్వహణలో గ్రామపంచాయతీ నిర్లక్ష్యం వల్ల ముళ్లపొదలతో నిండిపోయాయి వీటితోపాటు మండలం లోని వివిధ గ్రామాలు కూడా ఇలాగే మారిపోయాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ముళ్లపదలు గడ్డి తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుకుం టున్నారు

# మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయండి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈనెల 25 భద్రాచలం నుండి పాదయాత్ర చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాజు తెలిపారు. 16 జిల్లాలో 35 నియోజకవర్గాల్లో డిసెంబర్ 1 వరకు పాదయాత్ర చేయడానికి ముందుకు వచ్చారని, అలాగే డిసెంబర్ 1 నాడు హైదరాబాదులో మాలల మహాసంగ్రామ సభఏర్పాటు చేయడం జరుగుతుందని. దీనికి ప్రతి జిల్లా నుండి మాల సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాల మాల ఉపకులాల వర్గీకరణను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి వర్గీకరణ కోసం ప్రత్యేక కమిటీని నియమించడం జరిగిందని.ముఖ్యమంత్రి ఈ కమిటీని వెంటనే రద్దు చేయాలని లేకపోతే. మీ కమిటీని మిమ్మల్ని కూడా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. అనుభవం లేని ముఖ్యమంత్రి మీకు దమ్ముంటే హైకోర్టు సెట్టింగ్ జడ్జి మరియు మాల మేధావులతో కమిటీలు ఏర్పాటు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రాజు డిమాండ్ చేశారు. మీరు ముందుగా కులగణన చేయండిని, ఎవరి నిష్పత్తి ఎంత ఉంది అని ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా మరోసారి హెచ్చరిస్తున్నామన్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు లేదని. పరిపాలన మీద అవగాహన లేని ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ మీద వేసిన కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం త్వరలోనే మాలలు అంటే ఏందో తెలుసుకుంటారని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అక్టోబర్ 25న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి సిఐటియు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)అక్టోబర్25న చలో సి డి ఎం ఎ రాష్ట్ర మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియుకామారెడ్డి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు కే రాజనర్సు. ఎం డి మహిబూబ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందిని పర్మనెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అక్టోబర్ 25న చలో హైదరాబాద్ సిడిఎమ్ఏ కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది కార్మికులు పాల్గొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని కనీస వేతనం అమలు చేస్తామని ఎలక్షన్ ముందు తెలిపారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇప్పటికీ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు కానీ అమలు కాకపోవడంతో ఈనెల 25న చలో సి డి ఎం ఏ హైదరాబాద్ మున్సిపల్ కార్మికులు ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీసం వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కార్మికుడు మరణిస్తే దహణ సంస్కారులకు 30 వేల రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలురూపాయలు ఇవ్వాలని, వారి ఇంట్లో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని, కార్మికులకు అందించే రైన్ కోట్లు, సెటర్లు, సబ్బులు, నూనెలు, ఇతర సామగ్రిని పూర్తిస్థాయిలో అందజేయాలని, కేటగిరి వైజ్ గా జీతాలు పెంచాలని, డ్రైవర్లకు అందరికీ కేటగిరి వారిగా ఇవ్వాలని, అలాగే వాటర్ వర్క్స్ సిబ్బందికి స్కిల్స్ వేతనం అమలు చేయాలని, న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాదులో ధర్నా ఉంటుందని, వారు తెలియజేశారు. ఈ ధర్నా అనంతరం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే మున్సిపల్ కార్మికులు చేసే పోరాటాలు కానీ నిరసన కార్యక్రమాలకు కానీ అవసరమైతే సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నారని, ముందుగానే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, దీనికి ప్రభుత్వం దే బాధ్యత అవుతుందని, వారు తెలియజేశారు. ఈ ధర్నాకు వెళ్లడానికి మున్సిపల్ కమిషనర్ మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అందజేసిన వారిలో రాజనర్సు ఎండి మహబూబ్ ఉన్నారు.

## ఘనంగా అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

వీణవంక అక్టోబర్ 22 (జనం సాక్షి) వీణవంక మండలంలోని నరసింగాపూర్ గ్రామంలో సోమవారం రోజున ఘనంగా అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి. 38 వ జన్మదిన వేడుకలను రాకేష్ రెడ్డి. యువ సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు పోతరవేన సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొమ్మిడి రాకేష్ రెడ్డి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.వారికి గజమాలతో సత్కరించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాకేష్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు పోతురవేన సతీష్ కుమార్ .ప్రశాంత్ పటేల్ లు మాట్లాడుతూ కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని వారు మరిన్ని సేవలు మండల ప్రజలకు సేవలు అందించాలని కోరుతూ వారికి జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి.నల్ల కొండల్ రెడ్డి గట్టయ్య.విద్యాసాగర్.సమ్మయ్య.నయీమ్ తోపాటు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలపై దాడులు సహించం..బంద్ ప్రశాంతం

## సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన హిందూ సంఘాలు

## అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు



పిట్లం,అక్టోబర్22,(జనం సాక్షి) రాష్ట్రంలో హిందూ దేవాలయాలు,హిందువులపై దాడులను అరికట్టాలని విశ్వహిందూ పరిషత్,హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం మండల కేంద్రంలో హిందూ సంఘాలు బంద్ కు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సికింద్రాబాద్ కుమ్మరిగూడలో గల ముత్యాలమ్మ దేవాలయంపై జరిగిన దాడికి నిరసనగా ఈ బంద్ పాటించినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా,దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఉదయం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టెంట్ వేసి,భజన కార్యక్రమాలు నిర్వహించారు.వ్యాపార,వాణిజ్య సముదాయాలు మూసివేసి బంద్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.అనంతరం శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.సహకరించిన ప్రతి ఒక్కరికి హిందూ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా చందు

చొప్పదండి, అక్టోబర్ 22 (జనం సాక్షి): చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిజానపురం చందును నియమిస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి, సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చొప్పదండి, అక్టోబర్ 22 (జనంసాక్షి ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు చెప్పిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించి రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేలా రైతులకు అర్థమయ్యే విధంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు హాజరై వ్యవసాయ అధికారులు చెప్పే సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన రైతులకు వరిపై కీటకాల నివారణ ,ఎరువుల యాజమాన్యం సాగులో మెలకుల గురించి శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు . ఉద్యాన వాన అధికారి సిహెచ్ రోహిత్ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ లు రాజశేఖర్, సాయి ప్రసన్న ,రమ్య, జ్యోత్స్న సంపత్ తదితరులు పాల్గొన్నారు .

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాయికల్అక్టోబర్22(జనం సాక్షి): రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సుమారు 370 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు మరియు గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని తెలిపారు. దూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్ఫ్ న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం, న్యూమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్, వెటరినరీ అసిస్టెంట్ కట్కం రమేష్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య , రైతులు రాజేష్ గంగారం, గణేష్ , చెల్కల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# మండల రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు



వీణవంక అక్టోబర్ 22 (జనం సాక్షి) వీణవంక మండల రైతు వేదికలో మండల రైతులకు ఆయిల ఫామ్ సాగు పైన రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి పి.కమలాకర్ రెడ్డి.లోహియా కంపెనీ సీఈఓ సిద్ధాంత్.లోహియ కంపెనీ మేనేజర్ భరత్. లోహియ కంపెనీ సిబ్బంది, హార్టికల్చర్ అధికారి బి మంజు వాణి. మండల వ్యవసాయ అధికారి గణేష్.ఏ ఈ ఓ లు సంగీత.గౌతమి.వీణవంక మండలం వ్యవసాయ రైతులు పాల్గొన్నారు .మండల వ్యవసాయ రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం వచ్చే రాబడి దిగుబడుల మీద రైతులకుజిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి అవగాహన సదస్సు కల్పించారు.

# సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ఎన్నిక



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కామారెడ్డి జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎస్ .వెంకట్ గౌడ్ ,మోతీరాం, ,కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులుగా రవీందర్, ,సురేష్ గొండ, ముదాం అరుణ్, రేణుక, ,ఖలీల్, అజయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)**భారతీయ జనతా గిరిజన మెర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జల్-జంగిల్-జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి సందర్భంగా మహనీయుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీమ్ అని ఆ మహనీయుని ప్రతి గిరిజన బిడ్డ మరవడు అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని. ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను న్యాయస్థానాలు, చట్టాలు తోసిపుచ్చాడనీ, అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడనీ, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ భూమి. అడవి.నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడనీ గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకుడు రవి, బాలు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీణవంక అక్టోబర్ 22 (జనం సాక్షి)** వీణవంక మండలంలోనిబ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గెల్లు లసయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన సీఎం ఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందజేయడం జరిగింది. అనారోగ్యం కారణంగా బాధపడుతున్న లస్మయ్య 40 వేల రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి. గ్రామ అధ్యక్షులు మహమ్మద్ హాకీం. భూత్ అధ్యక్షులు మండల రాజయ్య. దిలీప్. అమ్ముల శ్రీనివాస్. గొర్రె నాగరాజు. మండల కొమురయ్య. మండల మల్లేష్. సమ్మయ్య. కొమురయ్య. వెంకటేష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంథనిలో గంజాయి పట్టివేత

### ఐదుగురిపై కేసు నమోదు : మంథని ఎస్ఐ రమేష్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని శ్రీపాద కాలనీలో గంజాయితో పట్టుబడ్డ ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. తమకు అందిన సమాచారం మేరకు ఒక వ్యక్తి నిషేధిత గాంజా అక్రమంగా కలిగి ఉన్నాడని, తమ సిబ్బందితో కలిసి స్థానిక మంథని బస్ డిపో దగ్గరికి వెళ్లి అక్కడ ఉండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా, తన చేతిలో బ్లాక్ కలర్ తో మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అ వ్యక్తిని పట్టుకొని పరిశీలించగా అతని వద్ద గల బ్లాక్ ప్లాస్టిక్ కవర్ ఉందని, అందులో బ్లూ కలర్ కవర్ లో ఎండిపోయిన ఆకులు, పువ్వులు ఘాటైన వాసనతో కనిపించాయని, అతన్ని విచారించి అడగగా గంజాయి అని తెలిపాడు. అతడు కుడుదుల సూర్య వర్ధన్(21) విద్యార్థి, గత కొన్ని రోజుల నుండి తనకు పరిచయస్తులైన తైడల సురేష్, పెండ్యాల సునీల్, ఆసంపల్లి తరుణ్, లక్క రవివర్మలతో కలిసి గత కొంతకాలంగా గంజాయికి అలవాటు పడి తాగుతున్నారని, గతంలో కూడా కొనుక్కొని వచ్చి తాగినామని తెలిపారని, వారు తల కొన్ని రూపాయలు జమ చేసి ఈ డబ్బులతో మహారాష్ట్రలోని చంద్రపూర్ కి వెళ్లి కార్తిక్ అనే వ్యక్తి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి గంజాయి తాగేందుకు శ్రీపాద కాలనీకి వెళ్ళి మిగతా నాలుగు స్నేహితులతో కలిసి మంథని బస్ డిపో వద్ద ఉండగా, పోలీసులను చూసి భయపడి వారు పారిపోతుండగా వారని పట్టుకున్నామని ఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని, మంథనిలో విద్యార్థి యువత ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసిన, సేవించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ పుట్ల అనిల్ కుమార్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీ చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పోలీస్ శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని తన జన్మదినాన్ని పురస్కరించుకొని 25వసారి మంగళవారం రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా, దేశంలో అత్యున్నత విద్య అయినా జంతు శాస్త్రంలో డాక్టరేట్ ను సాధించడమే కాకుండా,మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని గతంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం పరమల్ల గ్రామంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి 149 యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని,రక్తదాన సేవా కార్యక్రమాలతో పోలీసు శాఖలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని రక్తదాత డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.

## సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులకు ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్

**కేంద్ర బొగ్గుశాఖ మంత్రి నుండి అవార్డులను అందుకున్న సీఎండీ ఎన్.బలరామ్**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు అభినందనలు**



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 22 (జనంసాక్షి) :** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బొగ్గు ఉత్పత్తి కంపెనీలలో గల ప్రమాదరహిత గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతి ఏడాది అందజేస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు ఈసారి సింగరేణి నుంచి రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 (ఎక్స్టెన్షన్ ఫేజ్-2) గని, ఇల్లందు ఏరియాలోని జవహర్‌ఖని ఓపెన్‌కాస్ట్ గని ఎంపికయ్యాయి. సోమవారం రాత్రి న్యూఢిల్లీలోని స్కోప్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన బహుమతి ప్రదానోత్సవ వేడుకలో ఈ అవార్డులను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పీపీ ) వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్. రాధాకృష్ణ, రెసిడెంట్ మేనేజర్ నీరజు కుమార్ ఓజా అందుకున్నారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి, ఇతర ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన 380 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఈ గనుల్లో పూర్తి ప్రమాదరహితంగా ఉన్న అత్యుత్తమ గనులను ప్రతి ఏడాది కేంద్ర బొగ్గు శాఖ ఎంపిక చేస్తోంది, రక్షణను పెంపొందించడానికి, రక్షణలో పోటీతత్వాన్ని పెంపొందించుకోవడం కోసం ఈ పోటీలను కేంద్ర బొగ్గు శాఖ నిర్వహిస్తోంది. ప్రమాదరహిత గనుల్లో తిరిగి మేలైన వాటికి ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ గనుల్లో సింగరేణి సంస్థ కూడా నిలవడం సింగరేణికి రక్షణపై గల నిబద్ధతకు నిదర్శనం. గత ఏడాది నిర్వహించిన పోటీల్లో సింగరేణి సంస్థ రెండు భూగర్భ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించగా ఈ ఏడాది రెండు ఓపెన్ కాస్ట్ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. గని అధికారులు రక్షణపై తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు మరియు రక్షణపై వచ్చిన సూచనల అమలుతోపాటు కార్మికులను చైతన్య పరుస్తున్న నేపథ్యంలో ఈ గనుల్లో ప్రమాదాల సంఖ్య దాదాపు శూన్యం స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈ గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్తా, అడిషనల్ సెక్రటరీలు విస్మిత తేజ్, రూపిందర్ బ్రార్, డీడీజీ సంతోష్ పాల్గొన్నారు.

## అభయపై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

### నిరసన వ్యక్తం చేసిన మహిళలలు




**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 22 (జనంసాక్షి) :** కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్‌టీయు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్, పీఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జ్యోతిలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం 8వకాలనీలో పీఓడబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అభయ న్యాయం జరగాలని డబ్ల్యూడీజేడీఎఫ్ ఇచ్చిన “పెన్ డౌన్” పిలుపుకు ఐఎఫ్‌టీయు జాతీయ సంఘీభావం ప్రకటించిందని వారు తెలిపారు. స్వతంత్ర భారత దేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానిక వాతావరణన్ని దుర్మార్గులు సృష్టిస్తున్నారని వారు అన్నారు. జునియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తా లాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాతృదేవోభవ అంటూ మాతృమూర్తిలాంటి అభయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. అశ్లీల సాహిత్యం, బూతు సినిమాలను నిషేధించి యువతను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, మహిళలపై ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు, పీఓడబ్ల్యు నాయకులు ఈ. మేరీ, కుందారపు శారద, దుర్గం లక్ష్మి, పి. రాములు, శ్రీనివాస్, ఎం. లక్ష్మి, భాగ్యలక్ష్మి, రాయమల్లు, రాజశేఖర్, రాజేశ్వరి, రజిత, అనసూర్య, స్వరూప, రాజమణి, సదానందం, ప్రవీణ్, సంజీవ్, వినోద్, సతీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 22 (జనంసాక్షి) :** మన జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో అందించే పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఖరీఫ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పూర్వ ప్రాథమిక విద్య పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్రస్థాయి బృంద సభ్యులు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాలలో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం అదే స్థాయిలో మన జిల్లాలో అమలు చేసేందుకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారం అందించడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో 3 నుంచి 6 వయసు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ బోధించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన బోధన పద్ధతులు, తదితర అంశాల పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ శిక్షణ వినియోగించుకొని సూపర్వైజర్లు, యాక్టివ్ టీచర్లు ప్రతినెల నిర్వహించే సమావేశాలలో బోధన పద్ధతులు, పూర్వ ప్రాథమిక విద్య అమలుకు చర్యల పై ఇతర అంగన్ వాడి టీచర్లకు అవగాహన కల్పిస్తారని అన్నారు. మన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచుతూ వారికి మంచి పూర్వ ప్రాథమిక విద్య అందే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ



**చందుర్తి (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించి మెనూ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులను పరిశీలించి పరీక్షలకు పిల్లలను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారి వెంట మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్, కొత్తూరు శ్రీధర్, రాకం రవికుమార్ , కాపిల్ల నరేష్ , విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.


# గ్రామాల్లో డయేరియా రాకుండ

## సురక్షితమైన త్రాగు నీటి సరఫరాజరగాలి



**జనం సాక్షి: రామగిరి:** రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు, గ్రామాల్లో డయేరియా రాకుండ సురక్షితమైన త్రాగు నీటి సరఫరాజరగాలని, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది. మిషన్ భగీరథ వాటర్ గ్రామ పంచాయతీ అవసరాలకు సరిపడా సప్లై కాని సందర్భాల్లో గ్రామ పంచాయతీ నీటి వనరులను వాడేటప్పుడు ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్పరిశీలించిన పిదపనే ఆ నీటిని సప్లై చేయాలని, ప్రతీ రోజు క్లోరినేషన్ చేయాలని, దాని రీడింగ్ ఆశ కార్యకర్తల ద్వారా చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ శృతి, ఎంపీడీవో శైలజ, ఎంపీఓ ఉమేష్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సింగరేణిలోని డెలిగేట్స్ ట్రైనింగ్ కు రవీందర్ రెడ్డి



**రామగిరి, జనం సాక్షి:**సింగరేణిలో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా గెలిచినటువంటి యూనియన్ల ఏరియా ప్రతినిధులకు, సింగరేణి సంస్థలో సేఫ్టీ, అడ్మినిస్ట్రేషన్, వివిధ అంశాలకు సంబంధించి ట్రైనింగ్ నిమిత్తం సింగరేణి యాజమాన్యం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఇ ఎస్ సి ఐ) గచ్చిబౌలి హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది, ఆర్ జి త్రీ ఏరియలో గెలిచినటువంటి ఐఎన్టియుసి ఉపాధ్యక్షునిగా కోట రవీందర్ రెడ్డిని, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ పంపియడం జరిగింది. ఐ ఎన్ టి యు సి గెలిచిన ఆరు ఏరియాలో వైస్ ప్రెసిడెంట్లకు, యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య ని, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ని కూడా ట్రైనింగ్ కు పంపించడం జరిగింది. ఈ ట్రైనింగ్ కు ఎంపిక చేసినటువంటి పెద్దలు జనక్ ప్రసాద్ కి, నరసింహ రెడ్డి,ధర్మపురికి ధన్యవాదాలు తెలియజేసిన కోట రవీందర్ రెడ్డి.

# నగునూరులో అక్రమ కట్టడాలకు కూల్చివేత



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 22 (జనంసాక్షి)**కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 669 లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా నగునూరు గ్రామానికి చెందిన టి. శంకర అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డిఎల్పిఓ ఆదేశాల ప్రకారం రెవెన్యూ ఆర్ఐ కనక రాజు ,పంచాయతీ సిబ్బందిఆధ్వర్యంలోఅక్రమకట్టడాలను కూల్చివేశారు.

# గాలికుంటు నివారణ టీకాల పంపిణి



**రామగుండం, జనం సాక్షి:** అంతర్గం మండలంలోని మొర్మూర్ గ్రామంలో మంగళ వారం. మండల పశు వైద్యాధికారి పల్లె ప్రసాద్ ఆధ్వర్యంలో 580 పశువులకు. గాలికుంటు నివారణ టీకాలు వేశారు. అనంతరం పశువుల సస్యరక్షణ రోగాల గుర్తింపు పై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది చంద్రశేఖర్. నర్సయ్య. సంజీవ్. తిరుపతి. శ్రీనివాస్. రైతులు పాల్గొన్నారు.

# నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్ లో మొదటి బ్యాచ్

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తి గల యువతీ యువకులు తమ పేర్లను అక్టోబర్ 30 లోపు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు అండ్ అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని, టాస్క్ పెద్దపల్లి రీజినల్ సెంటర్లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ 2022,2023,2024 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. టాస్క్ ద్వారా కనీసం 10 రోజుల సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ అందించడం జరుగుతుందని, ఈశిక్షణలో మీ పేరు నమోదు చేసుకోవాలంటే టాస్క్ కార్యాలయాన్ని (పాత ఎంపిడివో భవనం) సందర్శించి ఇంచార్జి నిశాంత్ ను కలిసి వివరాలు తెలపాలని, అక్టోబర్ 30 లోపు పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల నైపుణ్యానికి తగ్గట్టుగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది , ఇట్టి శిక్షణలో ఇంగ్లీషు, ఇతర టెక్నికల్ స్కిల్స్ పెంచేందుకు శిక్షణ తరువాత ప్లేస్ మెంట్ డ్రైవ్ చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని అంద రూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 9533308928 నందు సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈత చెట్టుపై నుండి కింద పడ్డ నరసయ్య గౌడ్

## ప్రభుత్వం సహకారం అందించాలి

## గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్



**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో గౌడ సంఘానికి చెందిన ఏగోళపు నర్సయ్య గౌడ్ సోమవారం,సాయంత్రం కులవృత్తిలో భాగంగా ఈత చెట్టు గీస్తుండగా తాను కట్టుకున్న మోకు తెగి కింద పడడం జరిగింది. ఈత వనం బాగా ఉండటం వలన మంగళవారం ఉదయం వరకు ఎవరు చూడలేకపోయారు. చుట్టుప్రక్కల వారు అరుపులు వినడంతో దగ్గరి వారు వెళ్లి చూసిన వారి సమాచారం మేరకు గౌడ సంఘ సభ్యులు వెళ్లి చూసేసరికి చెట్టు క్రింద పడి ఉన్నాడు. సుమారు 12:00 గంటలు ఈత వనంలోనే చావుతో పోరాటం చేసినాడు. గౌడ్ సంఘం అధ్యక్షులు బైరీ అంజయ్య గౌడ్ హుటా హుటిన అంబులెన్స్ ద్వారా సంఘ సభ్యుల సహకారంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబమైన నర్సయ్య గౌడ్ కు ప్రభుత్వ సహకారం అందించగలరని గౌడ సంఘం అధ్యక్షుడు బైరీ అంజయ్య గౌడ్ తెలిపారు.

# మదర్ తెరిసా కళాశాలలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు

**పెద్దపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం పెద్ద కల్వల లోని మదర్ తెరిసా కళాశాలలో మంగళవారం ట్రాఫిక్ ఏసిపి జె.నరసింహులు, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఇతరులకు ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.

# నేషనల్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది



**మంథని, (జనంసాక్షి) :** ఈ నెల 25 నుండి 29 వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరుగుతున్న 39వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలకు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి శంకర్ ల రెండవ కుమార్తె ఎంపికైన నల్లవెల్లి ఆనంది ఎంపిక అయ్యింది. ఆనంది ప్రస్తుతం ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నది. జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఆనంది ని ఈ సందర్భంగా కోచ్ లు తోపాటు, కమాన్ పూర్ గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించినారు.

# పుట్ట మధు పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** కరీంనగర్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి నర్సమ్మ మరణించగా మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## సోమారంలో గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు



సైదాపూర్ (జనం సాక్షి) అక్టోబర్ 22మండలంలోని సోమారం గ్రామం లో పాడి పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకా సద్వి నియోగం చేసుకో వాలని మండల పశువైద్యాధికారి విజయేందర్ రావు అన్నారు. మండల ంలోని సోమారం,గర్రపల్లి మండల పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. 204 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి డాక్టర్ భాగ్యలక్ష్మి,లాలు,మహేష్,సమ్మిరెడ్డి, గోపాలమిత్ర శరత్, పసుమిత్ర లక్ష్మణ్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రికకు లక్ష్మీ కటాక్షం అందించిన రైస్ మిల్ గుమస్తాలు ఆదర్శంగా నిలుస్తున్న గుమస్తాలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 22(జనంసాక్షి) :** తల్లితండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన సరస్వతి పుత్రికకు లక్ష్మీ కటాక్షం తరిచేరకపోవడంతో చదువు కొనసాగి ంచలేక మధ్యలో ఆగిపోయే ప్రమాదం నెలకొనడంతో దాతల సహాయార్థం అర్జించడంతో పలువురు ముందుకు వచ్చి సరస్వతి పుత్రికకు లక్ష్మీ కటాక్షాన్ని అందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మున్సిపల్ పరిధిలోని పూసాల కు చెందిన వెంగళ హర్షిత బీటెక్ చదువు కోసం చేతిలో డబ్బులు లేక ఆర్థిక సహాయం కోసం దాతలను అర్జించగా పలువురు ముందుకు వచ్చి తన చదువు కొనసాగేలా ఆర్థిక సాయం అందిస్తున్నారు. మంగళవారం మండలంలోని రైస్ మిల్ లలో గుమస్తాలుగా విధులు నిర్వహిస్తున్న పలువురు 22,500 రూపాయలను హర్షిత కు అందించి తన చదువుకు చేయూత నిచ్చారు ఈ కార్యక్రమంలో గుమస్తాల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీవాణి కళాశాలలో ఉచిత వైద్య శిబిరం



సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి): గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక శ్రీవాణి కళాశా లలో వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా ఐదో వార్డు ప్రజలతోపా టు శ్రీవాణి కళాశాల విద్యార్థులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 156 మందికి బీపీ షుగర్ రక్తహీనత రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధుజ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ ఏఎన్ఎం సరస్వతి ల్యాబ్ టెక్నీషియన్ గౌస్ ,ఆశా కార్యకర్తలు రమా, స్వప్న పాల్గొన్నారు.

## అడుగడుగునా అన్నయ్య గౌడ్ కు అభినందనల వెల్లువ సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియామకం కావడంతో అడుగడుగునా అభినందనల వెల్లువ వెల్లి విరుస్తోంది. మంగళవారం పూసాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నేత సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలోని యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంతటి అన్నయ్య గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువతో సన్మానించి బోకియో అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధ తిరుపతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు అంతటి అన్నయ్య గౌడ్ రానున్న రోజులలో రాజకీయ రంగంలో ఉన్నత పదవులను పొందాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో వీరాభిమానిగా ఎన్ని ఒడిదొడుకులు వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ బలోపేతానికి కృషిచేసిన అంతటి అన్నయ్య గౌడ్ కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇవ్వడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ల అభివృద్ధి కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)**రామేశ్వర్ పల్లి డబల్ బెడ్ రూమ్స్ అభివృద్ధి కమిటీనీ మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. రామేశ్వర్ పల్లి గ్రామంలోని డబల్ బెడ్రూమ్ లలో సమస్యలను తీర్చాలని ఆ వార్డు కౌన్సిలర్ సుతారి రవిని డబల్ బెడ్ రూమ్ ల ప్రజలు కలవడం జరిగింది. అట్టి సమస్యలను పరిష్కరించేందుకు అందరు కలిసి ముందుకు వస్తే మీరు తెలిపే సమస్యలను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ. మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ జిల్లా పాలనాధికారి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. కౌన్సిలర్ సుతారి రవి ఆధ్వర్యంలో రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ల అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా. ఎం జి బ్రహ్మం ,ఉపాధ్యక్షులుగా. టి. అనిల్. జనార్దన్.టి. శంకర్. సంగి శ్యామ్. కార్యదర్శులుగా. ఎం. కిరణ్ సహాయ కార్యదర్శిలుగా. రామకృష్ణ . అవుసుల రవి.ఎస్ కె షాదుల్లా. కోశాధికారులుగా. టి శ్రీనివాస్. ఎం కిషన్. ఎస్ బాలాజీ.ప్రచార కన్వీనర్ గా ఆశన్న ప్రచార కార్యదర్శులు. కొత్తపల్లి సాయిలు. మోచ కిరణ్. సలహాదారులుగా. బోదాస్ వెంకటి, రాజయ్య. ఎం డి. మొజిముద్దిన్. కె. లింగం, డాక్టర్. గోపాల్ తిరుపతి రెడ్డి కార్యవర్గ సభ్యులు గా మీరే శివ. ఎన్ సాయిలు. కే ప్రకాష్. అయ్యర్ శ్రీకాంత్.షేక్ సర్దార్. మోతే శ్రీనివాస్ గౌడ్,మహిళ విభాగం అధ్యక్షురాలిగా.వడ్ల సుమలత,ఉపాధ్యక్షురాలుగా గడ్డమీద సుమలత.ప్రధాన కార్యదర్శిగా. కే పద్మ,సహాయకార్యదర్శి. కే రేఖ కోశాధికారులుగా. సుతారి సంగీత. హాసిన బేగం. సలహాదారులుగా.మోలుగు వెంకటలక్ష్మి,ఎం. లలిత ఎం. వరలక్ష్మి కార్యవర్గ సభ్యులుగా ఎం వైష్ణవి. కిరణ్ బాయ్. బి నర్సవ్వ. టీ మేఘన. గంగని రాజ్యలక్ష్మి. ఎన్. దివ్య. ఎం అనిత. జి. లత వడ్ల సాయవ్వ. మమత.లింగాపూర్ మంగమ్మ. గౌరవ అధ్యక్షులుగా వార్డు కౌన్సిలర్ సుతారి రవి ని ఎన్నుకోవడం జరిగింది.


# గంజాయి రహిత సమాజాన్ని నిర్మాణం చేద్దాం

**సంపూర్ణ ఆరోగ్యంగా ఉందాం**
**మత్తును వీడి సమాజ శ్రేయస్సుకు పాటుపడదాం**



సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి): గంజాయి రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థిని విద్యార్థుల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని మత్తును వీడి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆంటీ నార్కో డిఎస్పి ఉపేందర్ సూచించారు. మంగళవారం స్థానిక శ్రీవాణి డిగ్రీ కళాశాలలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి ఆంటీ నాకు బ్యూరో డిఎస్పి ఉపేందర్ సిఐ కృష్ణమూర్తి హాజరై విద్యార్థిని విద్యార్థులకు పలు సూచన చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డిఎస్పి ఉపేందర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి గంజాయిని మత్తు పదార్థాలకు బానిసైన యువకులకు విద్యార్థిని విద్యార్థులకు విముక్తి కలిగించేందుకు రాష్ట్రస్థాయిలో అన్ని డిగ్రీ పీజీ ఇంటర్కళాశాలలతో పాటు యువతను చైతన్యం చేసే అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తీసుకోవడంతో ఈరోజు శ్రీవాణి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత విద్యార్థిని విద్యార్థులు తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటూ తమ ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని గంజాయి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై తమకు ఈ నెంబర్కు 8712671111, టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత విద్యార్థిని విద్యార్థులు చదువుకునే సమయంలో దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కి అలవాటు పడిన వ్యక్తి అలవాట్లు అప్పుడే పసిగట్టవచ్చుని ఒంటరిగా ఉండడం ఏకాంతంగా గడపడానికి ప్రయత్నం చేయడం తాగిన మత్తులో నేరాలు చేస్తూ కాలక్షేపం చేయడం వంటి లక్షణాలు ఉంటాయని అంతేకాకుండా బైక్ రైడింగ్ లు ఒకేసారి కోపానికి రావడంకూడా చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత విద్యార్థిని విద్యార్థుల కంటే ఎక్కువగా సిటీ లలో గంజాయి మత్తు పదార్థాల ప్రభావం యువత విద్యార్థిని విద్యార్థులపై పడి తమ భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారని అలాంటి గంజాయి మత్తు పదార్థాలను నియంత్రించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చైతన్యం చేసి గంజాయిని మత్తుపదార్థాలను పూర్తిగా నిర్మూలన చేస్తామని అన్నారు. గంజాయి మత్తుపదార్థాలు సేవించే యువత విద్యార్థిని విద్యార్థులపై పోలీసుల డేగ కన్ను ఉంటుందని ఎవరికైనా సమాచారం చేసిన ఎడల వెంటనే మాకు తెలిపితే విలువైన జీవితాలను కాపాడిన వారం అవుతామని సూచించారు. గంజాయి విక్రయించిన తయారుచేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ఉపేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి ,డాక్టర్ సింధుజ ,ఎస్ఐ శ్రావణ్ కుమార్ ,కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ ,ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ ,తదితరులు విద్యార్థిని ,విద్యార్థులకు గంజాయి మత్తుపదార్థులపై అవగాహన కల్పించారు. అనంతరం గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.

## నేడు చీకోటి రాంకిష్టయ్య ప్రథమ వర్ధంతి



**నిజాంసాగర్ అక్టోబర్ 22 (జనంసాక్షి):** పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, నిజాంసాగర్ మండలం మాగి గ్రామ వాస్తవ్యుడు చీకోటి రామకృష్ణయ్య ప్రథమ వర్ధంతిని నేడు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాంకిష్టయ్య కుమారులు వారి కుటుంబ సభ్యులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం రోజున నిజాంసాగర్ మండలం మాగి జి ఎస్ ఆర్ చక్కెర ఫ్యాక్టరీ వద్ద గల ఫామ్ హౌస్ లో రాంకిష్టయ్య ప్రథమ వర్ధంతిని నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నిజాంసాగర్, మహమ్మద్ నగర్, పిట్లం మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాంకిష్టయ్య కుమారులు చీకోటి మనోజ్ కుమార్, చీకోటి కిషోర్ లు కోరారు.

## సీనియర్ సివిల్ జడ్జి గా సూరజ్ సింగ్

**గోదావరిఖని, జనం సాక్షి:**గోదావరిఖని సీని యర్ సివిల్ జడ్జి గా జీవన్ సూరజ్ సింగ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతం లో రంగారెడ్డి జిల్లా లో ని షాద్నగర్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేసి పదోన్నతి పై ఇక్కడకి బదిలీ అయ్యారు.గతం లో సీనియర్ సివిల్ జడ్జి గా ఇక్కడ పనిచేసిన భృంగి శ్రీనివాసులు పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి గా బదిలీ అయ్యారు.కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులతో పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు.

# రహదారులపై ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)**జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని జాతీయ రహదారులు నేం.44, 161 ల పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టేక్రియాల్, పొందుర్తి,, భిక్నూర్, గ్రామాల వద్ద ప్రమా దాల సూచికలు ఏర్పాటుచేయాలని, స్టిక్కర్లు అంటించాలని తెలిపారు. అదేవిధంగా జంక్షన్ ల వద్ద లైటింగ్ ఏర్పాటుచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఫైన్ విధించాలని సూచించారు. మండల స్థాయిల్లో పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు బావణాల శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని తెలిపారు. అవసరమైన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల సహకారంతో అరికట్టాలని తెలిపారు. బ్లడ్ బ్యాంకులో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన స్టాప్ లో ఆర్టీసీ బస్సులను నిలిపే విధంగా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, రోడ్లు భవనాలు శాఖ ఈఈ రఘు శంకర్, డిఎస్పీ నాగేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జాతీయ రహదారుల అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం సిఫారసు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)** ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమ తులకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్, చైర్మన్ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావే శం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత అధికారులు చట్టం ప్రకారం పరిశీలించి సిఫారసు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 127 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో 19 ప్రతిపాదనలు రాగా 17 ఆసుపత్రులకు అనుమ తులు ఇచ్చుటకు అంగీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు, ల్యాబ్ లు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమ తితో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. జిల్లా కమిటీ ప్రతీ నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటుచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ని ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కానీ ఆసుపత్రులను తనిఖీ చేసి నోటీసులు జారీచేయడంతో పాటు ఫైన్ విధించాలని అన్నారు. రిజి స్టర్ అయిన ఆసుపత్రుల డాక్టర్లు మారితే వెంటనే అట్టి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కి తెలియ జేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యుల పేర్లు, వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటుచేయాలని, చికిత్సలకు చెల్లించు టారిఫ్ వివరాల బోర్డు ఏర్పాటుచేయాలని, ఫైర్ సేఫ్టీ, బయో వేస్ట్, తదితర వాటిని పరిశీలిం చాలని తెలిపారు. తనిఖీ కొరకు ప్రతీ నెల రిపోర్ట్స్ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్ర శేఖర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. ఎం.వి. రమణ, ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కామాక్షి అమ్మవారి దేవాలయంలో బోర్ ఏర్పాటు

## రజకుల సౌకర్యార్థం బోర్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని, జనం సాక్షి:**రామగుండం కార్పొరేషన్ 9వ డివిజన్ జనకామ గ్రామంలోని శ్రీ కామాక్షి అమ్మవారి దేవాలయంలో నీటి వసతికి బోర్ వెయ్యించారు. జనగామ గ్రామానికి సంబంధించిన రజ కుల ప్రయోజనార్థం ధోభిఘాట్ లో నీటి వసతి లేక నిరుపయోగంగా మారకూడదన్న సదుద్దేశంతో స్థానిక నాయకుల అభిప్రాయం మేరకు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి వారి సౌజన్యంతో బోర్ వేపించడం జరిగినది. అమ్మవారి ఆలయంలో భక్తు ల ప్రయోజనార్థం బోర్ అవసరం ఉన్నదని తెలియజేసిన వెంటనే స్పందించి సింగరేణి వారి సహకారంతో బోరు వెపించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారికి ఆలయ కమిటీ వారి తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అదేవిధంగా రజక సంఘం నాయకుల విజ్ఞప్తి మేలుకోకు నిరుపయోగంగా మారిన ధోబి ఘాట్ సంబంధించి రజకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బోర్ వేపించి దోబీ ఘాట్ ని ఉపయోగంలోకి తీసుకువచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి వారి సహకారంతో బోర్ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఎమ్మెల్యేకు ఆర్జీ.1జిఎం లలిత్ కుమార్ కు, శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులతో పాటు సున్నాల అశోక్, చిప్పకుర్తి మహేష్, కంది మురళి,విరబోయిన ప్రశాంత్,బద్రి వెంకటేష్,సంజీవ్, నాగరాజు, రాజేందర్,రాజేష్,సత్యం, శ్రీనివాస్, కుమార్ స్వామి సింగరేణి సూపర్వైజర్ రవి సుంకరి హరీష్,పొట్ట శరత్, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై స్పెషల్ కేర్



**పిట్లం,అక్టోబర్22,(జనం సాక్షి)** మండల కేంద్రంలో అంగన్ వాడి కేంద్రాన్ని యూనిసేఫ్ జిల్లా కోఆర్డినేటర్ విజయ పాల్ పరిశీలించారు.అనంతరం చిన్నా రుల తల్లి తండ్రుల దగ్గరికి వెళ్లి అంగన్ వాడి కేంద్రం అందిస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.పిల్లల బరువు ఎత్తుకు తగ్గటు ఉండేలా చూసుకోవాలి అని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా బృందం ప్రాథమికంగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.అలాగే పిల్లలకు గ్రుడ్లు,పౌష్టికాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట అంగన్వాడి మొదటి కేంద్రం రాధ టీచర్ తదితరులున్నారు.

# మధ్యలో ఆగిపోయిన లారీ.. వాహనదారుల ఇబ్బందులు



**పెద్ద కొడప్గల్ 22 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రం నుండి కాటేపల్లి గ్రామానికి వెళ్లే దారిలో మల్కాపూర్ శివారు వద్ద మంగళవారం మధ్యాహ్నం లారీ నిలిచిపోయింది. కాటేపల్లి నుండి పెద్ద కొడప్గల్ కు వెళ్లే దారిలో గల గుంతలను పూడ్చివేయడానికి మోరాన్ని వేశారు. మల్కాపూర్ శివారు వద్ద రోడ్డుకు ఇరువైపులా గల గుంతలు పూడ్చడానికి మొరం కుప్ప వేయగా వర్షం కురవడంతో పనులు మధ్యలోనే ఆపేశారు. అదే మార్గంలో వెళ్తున్న లారీ మొరం లో ఇరుక్కుపోయింది. సుమారు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం వరకు ఒక వైపు భారీ గుంత మరో వైపు లారీ ఉండడంతో నిత్యం ఇదే మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఇకనైనా గుంతలను మొరంతో కాకుండా నూతన తారు రోడ్డు వేయాలని అటుగా వెళుతున్న ప్రయాణికులు కోరుతున్నారు.

# 8 వాహనాలు సీజ్ చేసిన పోలీసులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి)**కామారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్రియల్ గ్రామ రోడ్ దగ్గర దేవనపల్లి ఎస్సై మరియు సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా నంబర్ ప్లేట్ సరిగా లేని వెహికల్స్ టాంప రింగ్ చేసినవి. ఎనిమిది వాహనా లను సీజ్ చేయడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు పదిమందికి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం జరిగింది. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదు.నడిపించే వారి పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడును. వాహనదా రులకు విజ్ఞప్తి మీరు మీ యొక్క వాహనాన్ని బయట తీసి నడిపే క్రమంలో నెంబర్ ప్లేట్ ను కచ్చితంగా సరిచూసుకోవాలి. లేనిచో నంబర్ ప్లేటు కచ్చితంగా వేయించుకోగలరు. అదేవిధ ంగా వాహనం యొక్క డాక్యుమెంట్స్ కూడా మీ వెంట తీసుకొని వెళ్ళాలని ఎస్సై రాజు కోరారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన ఏ ఇ కీర్తన



**ముత్తారం(జనంసాక్షి )** ముత్తారం మండల ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ గా విధులు నిర్వహించి సాధారణ బదిలీలో భాగంగా ధర్మారం మండలానికి ఏ ఈ ప్రణవ్ బదిలీ పై వెళ్లడంతో వారి స్థానంలో ముత్తారం నూతన ఏ ఇ సి హెచ్ కీర్తన మంగళవారం రోజున మండల అభివృద్ధి అధికారి సురేష్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించే విధముగా విధులు నిర్వహిస్తానని ఆమె తెలిపారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**ఆర్మూర్, అక్టోబర్ 22 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్) కోర్సు కోసం మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మహిళా ప్రాంగణం అధికారిని డి. పద్మ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ వారి సహకారంతో ఈ కోర్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల ఎస్సీ, ఎస్టీ మహిళలు ఇంటర్మీడియట్ లేదా పదో తరగతి మేమో, టీ, బోనాఫైడ్, కమ్యూనిటీ సర్టిఫికెట్, రెండు ఫోటోలు, అర్హత కలిగిన ధ్రువీకరణ పత్రాలతో 200 డిమాండ్ డ్రాప్ తో మీ సేవలో దరఖాస్తు చేయాలన్నారు. ఈనెల 26వ తేదీ వరకు దరఖాస్తు చేయడానికి చివరి అవకాశం అన్నారు. పూర్తి వివరాలకు మహిళా ప్రాంగణంలోని ఫోన్ నెంబర్ 8309463939 ఫోన్ కు సంప్రదించాలన్నారు.